మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 13 జూలై 2024 పేజీలు 8



- రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం

# రైతుల అభిప్రాయాల మేరకు కృషి






**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ సభ్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అయితే ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయం స్వీకరించి, శాసన సభలో పెట్టీ అందరి ఆమోదంతో విధివిధానాలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరో కమిటీ సభ్యుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధి తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు. రైతు భరోసాను ఏ విధంగా అమలు చేస్తే బాగుంటుందో రైతులనే అడిగి తెలుసుకునేందుకు, రైతుల అందరి అభిప్రాయానికి అనుగుణంగా రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. వంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాల వద్ద అని మీ అభిప్రాయం చెప్పల్సిందిగా రైతులను సూచించారు. రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి 8 లక్షల కోట్లు అప్పు ఉన్నదని, రైతులకు న్యాయం చేయాలి, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రైతుల అభిప్రాయం మేరకు రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతం కు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారు. అనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల

మిగతా 2లో

# విద్యార్థి దశనుండే క్రీడల్లో రాణించాలి

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుండి క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికల సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నీని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను కరచలనం చేసుకుంటూ పరిచయం చేసుకున్నారు, అంతకుముందు మహబూబ్ నగర్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల బాలికల సబ్ జూనియర్ క్రీడాకారులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం చేశారు, సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం పెంపొందు తుందని ఆయన పేర్కొన్నారు, క్రీడల్లో రాణిస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు, అదేవిధంగా ఫుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ 50 వేల రూపాయల నగదును జిల్లా ఫుట్బాల్ ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, స్థానిక నాయకులు బృంగి ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, లక్ష్మీ రాంరెడ్డి, రవీందర్, హుమ్లి హనుమ నాయక్, బాలు నాయక్, నేటి పద్మ చిన్న, సంజీవ్ యాదవ్, భూపతి రెడ్డి, షాన్వాస్ ఖాన్, రామ్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాబి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, సంతు యాదవ్, రామరాజు, చిత్తారి శీను, ప్రవీణ్, మేకల రాజేందర్, సదానందం గౌడ్, సురేందర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, షాకీర్, నాని యాదవ్, జమ్మల శ్రీకాంత్, బొమ్మ ఆంజనేయులు, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, యాదయ్య, పురన్ చంద్, నవీన్, ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్యాన్ని చేరుకోవాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండలం ల వారీగా,వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యంను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వనమహోత్సవం, అమ్మఆదర్శ పాఠశాల, ప్రజాపాలనకేంద్రాలు, మహిళాశక్తి కార్యక్రమాల పై పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు, ఏ.పి.ఎం.లు, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 34 శాతం మాత్రమే మొక్కలు నాటే లక్ష్యం సాధించినట్లు తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం వనమహోత్సవం కార్యక్రమం లో బాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యంలో ప్రగతిలో వెనుకబడి ఉందని తెలిపారు. పంచాయతీ, మండలం వారీగా వన మహోత్సవం కార్యక్రమం సమీక్షించి సూచనలు చేశారు. జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధిలోగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మొక్కలు నాటేందుకు అంచనాలు పూర్తి చేయకుంటే పూర్తి చేయాలని ఎం.పి.డి.ఓలను ఆదేశించారు.గత 10 సంవత్సరాలలో మొక్కలు నాటిన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి మొక్కలు ఎన్ని బతికి ఉన్నాయి,ఎన్ని చని పోయాయి పరిశీలించాలని సూచించారు.మొక్కలు ఛని పోయిన చోట మొక్కలు నాటాలని అన్నారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు రెడీగా ఉన్నా యని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే లక్ష్యం వేగవంతం చేయాలని అన్నారు. వనమహోత్సవంలో విరివిరిగా మొక్కలునాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని మున్సిపల్ అధికారులకు, ఎంపీడీవోలకు, జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. హెూం స్టెడ్ కింద ఇంటింటికీ మొక్కలు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు,కీటక జనిత వ్యాధులు డెంగ్యూ,చికెన్ గున్యా,మలేరియా,మెదడు వాపు లాంటి వ్యాధులు ప్రబలకుండా దోమలు నివారణకు అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ

మిగతా 2లో

## నూతన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు సన్మానించిన ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఫోటో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులుని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తెలంగాణ ఫోటో స్టూడియోయూనియన్ రాష్ట్ర కార్యదర్శి చంద్ర మౌళి నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు నారాయణ గౌడ్ మరియు ఫోటో స్టూడియో మిత్రులు పాల్గొన్నారు.

## మొక్కలే జీవకోటికి ప్రాణాధారం : ఎంపీడీవో ఆంజనేయులు





**లింగాల, మేజర్ న్యూస్:** మొక్కలే జీవకోటి మనుగడకు ప్రాధాధారమని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన లింగాలలో సామూహికంగా మొక్కలు నాటె కార్యక్రమాన్ని చేపట్టారు. లింగాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పరిసరాలలో ఉన్న సమస్యలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో ఇమాం అలీ కేజీబీవీ ఎస్ఓ శారద, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** దుందుభి వాగు నుండి అక్రమంగా ఇసు కను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులు స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేశారు ఎస్సై జయప్రసాద్ మాట్లాడుతూ ఏటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా మార్గమధ్యలో పెట్రోలింగ్ చేస్తుండగా మిడ్జిల్ శివారులోని కే ఎల్ ఐ కాల్వ దగ్గర రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరిస్తే చర్యలు తీసుకుంటామని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దిండి చింతపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తండ్రి మామిడాల తిరుపతిరెడ్డి 10 వేల రూపాయల విలువైన 65 మంది విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎంఈఓ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులందరూ పాటుపడాలన్నారు. తన వంతుగా పాఠశాల విద్యార్థులందరికీ బూట్లను డొనేట్ చేస్తానన్నారు. అదేవిధంగా రామ్ రెడ్డి విద్యార్థులకు టైబెల్టులను మామిడాల అశ్విని రెడ్డి పాఠశాలకు మైక్ ను విరాళంగా అందజేస్తామని తెలిపారు. అనంతరం దాతలందరికీ పాఠశాల తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు లింగమయ్య పాఠశాల ఉపాధ్యాయులు నాగభూషణం రాజేశ్వర్ గౌడ్ శివ మామిడాల అశ్విని రెడ్డి మామిడాల అశోక్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసు కొని ప్రజాక్షేత్రంలోనే పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు, కాలనీలోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, 40 ఏళ్లుగా ఇండ్ల మధ్యలో ఉన్న 11 కె.వి విద్యుత్ స్తంభాలను ఎమ్మెల్యే, చొరవతో తొలగించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, వాటర్ సమస్య, వర్షాకాలంలో రోడ్లు అన్నీ బురదమయం అవుతాయని ఎమ్మెల్యే దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లారు, కొన్ని కాలనీలు ఇప్పటివరకు సిసి రోడ్లును గుర్తించి వేయకపోవడంపై మున్సిపల్ కమిషనర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు, కనీసం ప్రజలకు మౌలిక వసతులు కూడా మున్సిపల్ నుండి కల్పించలేకపోవడంపై తనదైన శైలిలో చురకలంటించారు, మళ్లీ వారం పది రోజుల్లో కాలనీని సందర్శిస్తానని ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని కమిషనర్ ను హెచ్చరించారు, విద్యుత్ స్తంభాలను తొలగించినందుకు విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు, కాలనీలో ఇంకేమైనా స్తంభాలు శిథిలావస్థకు చేరితే వెంటనే కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కరెంటు తీగలకు అనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు, సీసీ రోడ్లకు, డ్రైనేజీ పనులకు తమ ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు, మున్సిపల్ విధుల నుండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, ఈ ప్రాంత వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు, పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందుతాయని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. విద్యుత్ శాఖ ఏఈ శ్రీను నాయక్ ను శాలువతో ఎమ్మెల్యే సత్కరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు, నేరటి చిన్న పద్మ, గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, లక్ష్మీ రాంరెడ్డి, రవీందర్, హుమ్లి హనుమ నాయక్, బాలు నాయక్, షాన్వాస్ ఖాన్, రామ్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, సంతు యాదవ్, రామరాజు, చిత్తారి శీను, ప్రవీణ్, షాకీర్, నాని యాదవ్, జమ్మల శ్రీకాంత్, బొమ్మ ఆంజనేయులు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, తదితరులు ఉన్నారు.

## జిల్లా కేంద్రంలో స్వచ్ఛత సేవా కార్యక్రమాలు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో పలు రద్దీ ప్రాంతాలైన బస్టాండు, రైల్వే స్టేషన్, నవోదయ హాస్పిటల్, జూనియర్ కాలేజ్, డీఈఓ ఆఫీస్, ఎర్ర సత్యం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా ప్రాంతాలలో చెత్తాచెదారాన్ని సేకరించి సంచులలో వేసిడంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమావత్ సైదా యూత్ ఆఫీసర్ హైదరాబాద్ వారు హాజరై, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని, పరిసరాల శుభ్రత ఒక్కరోజు కార్యక్రమం కాకుండా మన దైనందిన జీవితంలో ఒక అంతర్భాగం కావాలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ స్పెషల్ క్యాంప్స్ అడ్వెంచర్ క్యాంప్స్ చేయడం ద్వారా సమాజం సేవలో భాగస్వాములు అవుతారని, ఒక్కొక్క వాలంటీర్స్ ఎంతోమంది జనాలను ప్రభావితం చేయవచ్చునని తద్వారా ప్రధాని నరేంద్ర మోడీ కలలుగన్న స్వచ్ఛభారత సిద్ధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. ప్రవీణ మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోకుంటే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభావించే అవకాశం ఉందని, ఇంటిముందు నీటిని నిలువ ఉంచుకోరాదని, ఎప్పటికప్పుడు చెత్త పదార్థాలను ఒక దగ్గర సమకూర్చి మున్సిపాలిటీ వెహికిల్‌లో వెయ్యాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్స్ ని వాటర్ బాటిల్స్ ని చెత్తకుండి ల లో వేయాలని,జాతీయ సేవా పథకం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వ్యవస్థ పరిశుభ్రం కోసం అందరి నడుంబిగిన్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఎస్ రవికుమార్, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్,గాలన్న, డాక్టర్ వెంకట రాఘవేందర్, డాక్టర్ ఈశ్వర్ కుమార్,జ్ఞానేశ్వర్ డాక్టర్ చిన్నదేవి డాక్టర్ ఇమ్మానుయేలు, డాక్టర్ శివకుమార్ సింగ్, శ్రీనివాసులు 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## వారంలో ఒకరోజు డ్రై డే కచ్చితంగా పాటించేలా చూడాలి : డిఎంఅండ్ హెచ్ఓ డా కె సుధాకర్ లాల్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వారంలో ఒకరోజు డ్రై డే కచ్చితంగా పాటించేలా చూడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్ వైద్య సిబ్బందికి ఆదేశించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటి పరిదిలోని దేశీటిక్యాల వార్డ్ లో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వ లేకుండా చూసుకునేల అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అదేవిధంగా దేశిటిక్యాల వార్డులోని ప్రజలతో మాట్లడుతూ దోమకాటు వల్ల డెంగీ, మలేరియా లాంటి జ్వరం వస్తుందని, ఇంట్లో వాడని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్‌లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చని చెప్పారు. ప్రతిఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. మలేరియా,డెంగీ లాంటి సీజినల్ వ్యాదుల నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులోనే ఉంటున్నారని, ఎటువంటి జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని , అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ఎవరు అధైర్య పడోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎచ్.ఎమ్. డీపీఓ రెనయ్య, డా. నారాయణ స్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని జిల్లాకేంద్రంలో శుక్రవారం రోజు తెలంగాణ ముదిరా జ్ మహాసభ డిమాండ్లతో కూడిన వాల్ పోస్టర్ విడుదల చేశారు. ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఎ. కాంత్ కుమార్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు కుంటల ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో సరాఫ్ నాగరాజ్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, కాంత్ కుమార్ ముత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు, అప్పిరెడ్డి పల్లి రాము, గురు మెస్త్రి, మొగులప్ప దామర గిద్ద మండల అధ్యక్షుడు, ముదుమాల్ భీమా శంకర్, ఓంప్రకాశ్, జాజపూర్ నీలి అర్వింద్, పళ్ళ రాజు,బోకుల రాజు, కొనస్గేరి జనార్దన్, ఓబుళాపురం తిరుపతి, గోవింద్ గెరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేయడం సరైనది కాదు

### - కల్వకుర్తి జేపీసీ చైర్మన్ సదానందం గౌడ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉస్మానియా క్యాంపస్‌లో జీ తెలుగు జర్నలిస్ట్ పై పోలీసులు దాడి చేయడం సరైనది కాదని కల్వకుర్తి జేపీసీ చైర్మన్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియపరుస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్యన వారధిగా ఉన్నటువంటి 4వ స్తంభంగా పిలవబడుతున్న మీడియా జర్నలిస్టుల పైన పోలీసులు భూతులు మాట్లాడుతూ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, బాధ్యత గల ఉద్యోగులుగా ఉంటూ ఇలాంటి తప్పిదలకు పాల్పడడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని సన్మానించిన కల్మిచర్ల రమేష్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర టీజీఐఐ సి కార్పొరేషన్ చైర్మన్‌గా శు క్రవారం హైదరాబాదులో బాధ్యతలు చేపట్టిన తూర్పు నిర్మల జగ్గారెడ్డిని లయ న్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు లయన్ కల్మిచర్ల రమేష్, కోశాధికారి గోవిందు శ్రీనివాసులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. పరిశ్రమలకు పెద్దపీట వేసి వ్యాపారులకు సహాయ సహకారాలు అందించాలని చైర్మన్ ను కోరినట్లు రమేష్ తెలిపారు.

## పారిశుధ్య చర్యలు చేపట్టండి :
## ఎంపీడీవోకు బీసీ సేన వినతి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** వర్షాకాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పల్లెల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని బిసి సేన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాల యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వర్షాలు కురుస్తుండడంతో గ్రామాలలోని ఖాళీ ప్రదేశాలలో నీళ్లు నిలువడం వలన, మురుగు ఏర్పడుతుందని, మురుగు కాలువల్లో చెత్త నిండి దోమల బారిన పడే ప్రమాదముందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, సీజనల్ రోగాల భారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా వీధి కుక్కల బెడద అరికట్టాలని కోరుతూ ఎంపీడీవో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు బొల్లేమోని నిరంజన్ మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సింహులు , నాయకులు రామ స్వామి, రాము, భీమ్ రాజ్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహొత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ



**మాగనూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ డిటి సురేష్ మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు జీవనాధారం అని మొక్కలు పెంచడం వలన వర్షం సమృద్ధిగా కురుస్తుందని ప్రతి ఇంటికి కనీసం నాలుగు ముక్కలు చొప్పున పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, మాజీ ఎంపిటిసి బంగి లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ అంజమ్మ శంకర్, పంచాయతీ కార్యదర్శి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 18న ఒకేషనల్ జూ.కళాశాలలో అప్రెంటిషిప్ మేళా

### - ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి ప్రయోజనం - డిఐఈఓ



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఇంటర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 18 న ఉదయం 10 గం. నుండి సాయంత్రం 5 గం.ల వరకు "అప్రెంటిషిప్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిషిప్ మేళాలో మహబూబ్ నగర్ జిల్లా తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన వనపర్తి, నారాయణపేట్, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఒకేషనల్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ పాల్గొనాలని సూచించారు. ఒకేషనల్ మేళా గురించి పూర్తి వివరాలు డీఐఈఓ తెలియజేసారు. ఇంటర్ బోర్డు, ఒకేషనల్ విభాగం వారి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన కళాశాలల ఒకేషనల్ సిబ్బంది మరియు ప్రిన్సిపాళ్లు,సంబంధిత విద్యార్థులకు తగు సమాచారం అందించి ప్రోత్సహించాలని అన్నారు. ఒకేషనల్ ప్రభుత్వ లేదా ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు వివిధ పరిశ్రమలు, హాస్పిటళ్లు, సంస్థల ఉద్యోగాల్లో చేరడానికి ఇదొక మంచి అవకాశం అని అన్నారు. ఈ అప్రెంటిషిప్ మేలాను ప్రతీ ఒక్క ఒకేషనల్ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు తగు సర్వేలు నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఒకేషనల్ లెక్చరర్లు బోధనతో పాటు ఉపాధి అవకాశాల పై దృష్టి సారించాలని సూచించారు. మెడికల్, పారామెడికల్, ఇంజనీరింగ్, కామర్స్ రంగాల్లో విద్యార్థులు రాణించడానికి ఇదొక సదవకాశంగా భావించవచ్చని పేర్కొన్నారు. ఒకేషనల్ జూ. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ మరియు సీనియర్ లెక్చరర్ నండూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అప్రెంటిషిప్ మేలా నిర్వహించబడుతుందని ఈ మేళాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ చరవాణి సంఖ్య 7013838794 ద్వారా పొందవచ్చని తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ లోపంపై ఆందోళన



**కోస్గి మేజర్ న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం కోస్గి ప్రభుత్వ దవాఖాన లో పేషంట్లు ఉన్నా నిర్వహణ లోపంతో ప్రజలకు సరైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది స్పందిచడం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ప్రజలకు వైద్యసేవలు అందడం లేదని ఆసుపత్రిని సందర్శించి సిబ్బంది పనితీరుపై ఆవేదన వ్యక్తంచేశారు. డ్యూటీలో ఉన్న సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.వాచ్ మాన్ సెలైన్ పెట్టడం ఏమిటని డ్యూటీలో ఉన్న డాక్టర్లు,స్టాఫ్ నర్సులు ఏమి చేస్తున్నారని అన్నారు.సిబ్బంది కూడా ఇష్ట రాజ్యాంగ డ్యూటీలు చేస్తున్నారని, వైద్యాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని విమర్శించారు.ఈ అంశంపై వైద్యుడు అనుదీప్ ను సంప్రదించగా మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు వెంకట్ నర్సింలు తదితరులున్నారు.. వాచ్ మెన్ తో సెలైన్ పెట్టించిన సిబ్బంది. డ్యూటీ రిజిస్టర్ మెయింటేన్ చూపించని సిబ్బంది. మాకే ఇలా జరిగితే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని గ్రంథాలయాల సంస్థ మాజీ చేర్మెన్, %దీ=ా% నాయకులు శాసం రామకృష్ణ ఆందోళన.

# మఖ్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డివి చారి

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ బీమా ఇరవై రెండవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ముక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించా రు. లైన్స్ క్లబ్ మఖ్తల్ 2024-25 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుడిగా డి.వి చారి, సెక్రటరీగా శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారిగా అంజనప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరుకాగా ప్రోగ్రాం చైర్మన్‌గా గవినోళ్ల గోపాల్ రెడ్డి, కో చైర్మన్ గా సత్యాంజనేయులు వ్యవహరించారు. క్లబ్ ఎక్స్ టెన్షన్ చైర్మన్‌గా నటరాజ్, ఇన్ స్టాలేషన్ ఆఫీసర్ గా మహేంద్ర కుమార్ రెడ్డి, వక్తగా రాధాక్రిష్ణ పాల్గొన్నారు. తొలుత లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,ఇతరులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నటరాజ్ ఆధ్వర్యంలో సుమారు యాభై మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వాకిటి శ్రీహరికి లయన్స్ క్లబ్ తరపున శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గత ఏడాది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి లయన్ అంబాదాస్ చదివి వినిపించిన అనంతరం నూతన అధ్యక్షుడు డీవీ చారికి బాధ్యతలు అప్పగించడంలో భాగంగా గంట, గ్యావెల్ ను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన డీవీచారితోపాటు ఇతర కార్యవర్గంకు సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత డాక్టర్స్ డే లో భాగంగా వైద్యులు డాక్టర్ పార్వతి ప్రాణేశ్, డాక్టర్ సునీత బాలనర్సయ్య, డాక్టర్ మాధవి అనిల్ కుమార్ లను శాలువాతో సత్కరించారు. ఇటీవలే పదవీ విరమణ పొందిన రిటైర్డ్ టీచర్ అరుణను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ మఖ్తల్ కు రాష్ట్రంలోనే మంచి పేరు ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా,బి.కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, చంద్రకాంత్ గౌడ్, జుబేర్, బస్వరాజ్, కోళ్ళ వెంకటేష్,గవినోళ్ల జైపాల్ రెడ్డి, కావలి తాయప్ప, సూగురు జైపాల్ రెడ్డి, సుకన్య చంద్రశేఖర్, సిద్దలింగప్ప, కట్టా వెంకటేష్, ఆడెం శ్రీనివాస్, నాగరాజ్, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి ,మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్, జయశ్రీ టీచర్, ప్రభావతి పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 6 వ రోజుకు చేరుకున్నాయని జీవో నెంబర్ 10 ని వెంటనే రద్దు చేయాలని పెన్షన్ 5000 రూపాయలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1975 లో ఏర్పడిన అంగన్వాడి వ్యవస్థ నాటి నుంచి నేటి వరకు ప్రజల కోసం సమాజం కోసం అనేక రకాలుగా కష్టపడి సేవలందిస్తే కేవలం లక్ష రూపాయలు యాభై వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం అంగన్వాడి టీచర్లను ఆయాలను అవమానించడమేనని అన్నారు. 65 సంవత్సరాలు దాటితే స్వచ్ఛందంగా ఇంటికి పొమ్మని ప్రభుత్వం చెప్పడం సరైన చర్య కాదని అన్నారు. అక్టోబర్ లో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు 24 రోజులు సమ్మె నిర్వహిస్తే అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని మాట ఇచ్చిన తర్వాత ఆ మాట నిలబెట్టుకోకుండా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లను ఆయాలను మోసం చేస్తుందని అన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజా ప్రభుత్వం ఏర్పడితే అంగన్వాడీ టీచర్ల ఆయాలకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్దాక్షిణ్యంగా మోసం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు.ఒక్కసారి ప్రజాప్రతినిధిగా గెలిస్తే జీవితకాలం పెన్షన్ తీసుకునే రాజకీయ నాయకులు 65 సంవత్సరాలు ప్రజల కోసం పనిచేస్తే ఎలాంటి ప్రయోజనం లేకుండా ఇంటికి పొమ్మనడం చెప్పడం ప్రభుత్వానికి సరైన చర్య కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, సువర్ణ, ఆండాలమ్మ,పద్మమ్మ,కృష్ణమ్మ, వెంకటమ్మ,బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడేబల్లూర్ లో 3వ అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో జానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాలన్ని టీచర్లకు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలో గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు క్రమంతప్ప కుండా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మారుతినగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలో జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిటి టీచర్లను రిలీవ్ చేయాలి : నల్ల బ్యాడ్జీలతో తపస్ నిరసన



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ పాఠశాల దామరగిద్ద కాంప్లెక్స్ హాల్‌లో శుక్రవారం మధ్యహ్నం భోజన విరామం సమయంలో తపాస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సమా వేశనికి మండలంలోని ఎస్‌జిటి ఉపాధ్యాయులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత ఉపాధ్యాయ బదిలీలలో బదిలీలు అయిన ఎస్‌జిటీ ఉపాధ్యాయులను న్యాయబద్ధంగా వెంటనే రిలీవ్ చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజు, జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి, కనకప్ప,అంబరీష్, మండల బాధ్యులు విశ్వేశ్వరయ్య, భీమప్ప, విజయలక్ష్మి, బాలమురళి బాలాజీ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో జరిగిన అత్యాచార బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట మేజర్‌న్యూస్:** కర్నూల్ జిల్లా ముచ్చుమారి గ్రామం నికి చెందిన ఎనిమిదిదేళ్ల వాల్మీకి కులనికి సంబందించిన చిన్నారి బాలికను అదే గ్రామనికి చెందిన ముగ్గురు మైనర్ బాలురు హత్యాచారం చేసి హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో వాల్మీకి పట్టణ అధ్యక్షులు బోయ లక్షణ్ మాజీ కౌన్సిలరు రమేష్ బోయ వెంకట్ రాములు సైకిల్ రాములు చంద్ర శేఖర్ విజయ్ బోయ ఆనంద్ బోయ అంజి రవి కుమార్ కిషోర్ అప్పి పాల్గొన్నారు.

## వనమహొత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ




**మక్తల్ మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలో వనమహొత్సవంలో భాగంగా నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, పదవ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు జీవనధారమని, మొక్కలను పెంచాలని మొక్కలను పెంచితే వర్షం సమృద్ధిగా కురుస్తుందని ప్రతి ఇంటికి కనీసం నాలుగు మొక్కల చొప్పున పెంచాలని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమం వార్డు ఆఫీసర్, ఆయా వార్డు కౌన్సిలర్లు వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. రైతు భరోసాపై రైతుల అభిప్రాయాన్ని సేకరించిన అనంతరం శుక్రవారం సాయంత్రం వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మర్రికుంటలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, నిజమైన రైతులకు రైతు భీమా, రైతు భరోసా అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సబ్ కమిటీ అభిప్రాయాలు సేకరిస్తుందని, రైతుల అభిప్రాయాలను నమోదు చేసిన అధికారులు అసెంబ్లీ శాసన మండలిలో చర్చించి ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ప్రకటిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 12 విడతలుగా 83వేల 450 కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతులకు రైతుబంధుగా ఇచ్చిందని , అందులో దాదాపు 25వేల 772 కోట్ల రూపాయలు సాగు చేయని పెద్ద రైతులకు రైతు బంధు ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యనభ్యసించిన పాఠశాల, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు రూ.160 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. గత రెండు రోజుల క్రితం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించిన రేవంత్ రెడ్డి వనపర్తి అభివృద్ధికి భరోసా ఇచ్చారని , 612 కోట్ల రూపాయలు విద్య, వైద్యం కోసం మరో రూ.645 కోట్లతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి నివేదికలు అందించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్‌లో పది మొక్కలు నాటాలి : జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్‌నాథ్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ కేంద్రంలో నాయకులు పది మొక్కలను నాటాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్‌నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం వనపర్తి పట్టణంలోని 8 వార్డులో నాయకులు పట్టణ కార్యదర్శి కడమంచి శివ ఆధ్వరంలో మొక్కలు నాటారు. ఈ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క నాయకుడు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని , మొక్కలను నాటడం కేవలం ప్రభుత్వ పనే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ప్రకృతిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి ,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్నసాగర్, ఐటీ సెల్ కన్వీనర్ విజయ కుమార్ సాగర్, కార్యకర్తలు వెంకటయ్య , ,ముత్యాలు, చిన్న రాయుడు, రమేష్ ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అంటే ప్రతిపక్ష నాయకులను అరెస్టుచేసి నిర్బంధించడమా

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్లో రైతు భరోసా చెల్లింపు విధానాలపై మంత్రుల సబ్ కమిటీ జిల్లా రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు వస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రజా పాలన అంటే ఇదేనా అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ప్రశ్నించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మంత్రుల పర్యటన కారణంగా శుక్రవారం బిజెపి నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ తెలంగాణ రైతుల ఓట్ల కోసమే అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి నేడు సబ్ కమిటీలు, విధివిధానాలు, అభిప్రాయ సేకరణ అంటూ కాలయాపన చేయడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ప్రతి ఎకరానికి రైతు భరోసా రూ.15000 చెల్లింపు, కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఎకరానికి రూ.15000 వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఏటా రూ.12000 ఆర్థిక తోడ్పాటు యధావిధిగా ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వం విధివిధానాలు అభిప్రాయ సేకరణతో ఆటంకాలు షరతులు ఏర్పరచాలని చూస్తే బిజెపి పార్టీ జిల్లా రైతులను సంఘటిత పరచి రైతాంగం తరపున ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ , మండల ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి కోమారి అంజనేయులు తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, ఉన్నత పాటశాలలు, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, అన్ని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ నివారణకు 5 గురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి కె.వెంకటలక్ష్మి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి యం.హృదయ రాజు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కె.సుధారాణి, వైద్య శాఖ అధికారి డాక్టర్ జి. రాజు, సెక్టోరల్ ఆఫీసర్ ఎస్తేరు రాణి, యం.ఎ.ఎల్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్లు హెచ్. నరసింహులు, వి. మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామంలోని లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.2,98,500 మంజూరైనట్లు ఆయన తెలిపారు. గౌరమ్మ కు రూ. 42వేలు, రాములమ్మ కు రూ.40,500, ఈదప్ప కు రూ.34వేలు, ఆనంద్ కు రూ. 20 వేలు, గోకరమ్మ కు రూ. 19,500, గోకర్ బీ కు రూ.19,500, మునిస్వామి కు రూ.18 వేలు, గోవిందమ్మ కు రూ.17 వేలు, నాగరాజు కు రూ.15 వేలు, జ్యోతి కు రూ.15 వేలు, శ్రీనివాసులుకు రూ.14,500, శారదమ్మ కు రూ. 12 వేలు, చిన్న నర్సింహులు కు రూ.12 వేలు, మాస్టర్ సోమ శేఖర్ కు రూ.10,500, జమ్మన్న కు రూ.9వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపీ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, నీళేశ్వలే రెడ్డి, సత్యనారాయణ, మన్యం స్వామి, కేశవరెడ్డి, బాల కృష్ణా రెడ్డి, బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, గోపాల్ , పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబల కుండా చూసుకోవాలి



**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** వర్షకాలంలో సిజనల్ వ్యాధులు ప్రభలకుండ ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల ప్రత్యేకధికారులు. వైద్య సిబ్బంది సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా వీపనగండ్ల బిసి కాలనీ ఆయా గ్రామాల విధుల్లో అంగన్వాడీ సిబ్బంది. ఆశకార్యకర్తలు. గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాల్లోని విధుల్లో మురికి నీటి ప్రవాహ ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇళ్ల దగ్గర పనికిరాని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం వల్ల దోమల వృద్దిని అరికట్టవచన్నారు. ముఖ్యంగా మురుగునీటి నిల్వలు. అపరిశుభ్రత వల్లే రోగాలు ప్రభాలుతాయని ప్రజలు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మండల. గ్రామాల ప్రత్యేకధికారులు. వైద్య సిబ్బంది. అంగన్వాడీ. ఆశ వర్కర్లు. గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. వీపనగండ్ల బిసి కాలనీలో అంగన్వాడీ టీచర్ కమల. ఆశ వర్కర్ రాధా. సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో ఫ్రైడే డ్రైడే



**పానగల్, మేజర్‌న్యూస్:** కేతేపల్లి మహ్మదాపూర్ గ్రామాలలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామంలో అన్ని కాలనీలు తిరుగుతూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు, ఫ్రైడే డ్రైడే కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు, కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగి, చికెన్ గునియా, మెదడు వాపు వ్యాదులు రాకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి ఇంటిలోని మంచినీటి వనరులను నీటితొట్టెలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పాత నీటిని పారబోసి కొత్త నీటిని పట్టుకోవాలని అవగహన కల్పించారు, పరిశుభ్రత పాటిస్తే దోమల లార్వా వృద్ధి చెందకుండా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చున్నారు, కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు శ్రీలక్ష్మి, రామ్ చందర్, ఆశ కార్యకర్తలు చినమ్మ,సంధ్య పాల్గొన్నారు.

## అన్నారం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించారు. పాఠశాలలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు, తరగతి గదులకు వెళ్లిన ఆయన విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు, పాఠశాల ఉపాధ్యాయులతో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ సమావేశమై పలు సలహాలు సూచనలు చేశారు, విద్యార్థులకు ప్రతిరోజు ఏర్పాటు చేసే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని, వంట ఏజెన్సీలు బోజనం తయారు చేసే సమయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ సందర్భంగా బందోబస్తు



**ఉట్కూర్ మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ఐ ఎండి నవీద్ చిన్నపోర్ల గ్రామంలో పీర్ల మజీద్ లను పరిశీలించడం జరిగింది. చినపోర్ల గ్రామంలో 15వ తేదీన పీర్ల ఊరేగింపుకు అన్ని విధాలుగా భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. పీర్ల ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామం పెద్దలు పోలీస్ కు సహకరించాలి అదేవిధంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ప్రజలంతా పండుగను సామరస్యంగా జరుపుకోవాలని ఎస్ఐ కోరారు.

## హరిత హారం మొక్కల పంపిణీ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కిషన్ గూడ గ్రామంలో ఇంటింటికీ మొక్కలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ మొక్కలను పంపిణీ చేశారు. ఇంటింటికీ ఐదు మొక్కలు పెంచాలని స్వయంగా తీసుకెళ్ళి నాటారు .పర్యాయ వరణాన్ని కాపాడితేనే భూమిమీద జీవరాశులకుమనుగడ ఉంటుంది అని అన్నారు.

## ఇంటింటా ఇన్నోవేషన్ అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములను కావాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంత ఆవిష్కరణలకు సాధికారిత కల్పిచడం లక్ష్యంగా పెట్టుకున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములను కావాలని ఎంపీడిఓ చెన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడిఓ గద్వాల కార్యాలయం సమావేశం హాల్లో 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' అవగాహన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు వారిలోని అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని చూచించారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ఆవిష్కర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ చెన్నయ్య, టిఎస్ఐసి డిస్ట్రిక్ట్ ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ జగదీష్, గద్వాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను 9542746728 వాట్సాప్ ద్వారా ఆగస్టు 3వ తేదీలోగా పంపించాలని సూచించారు.

## సామాజిక మార్పు గురువులతోనే సాధ్యం : ఊరి బడి ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** ఊరి బడిలో పని చేసే ఉపాధ్యాయుల ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని వక్తలు అభిప్రాయపడ్డారు. ఉమ్మడి చిన్న చింతకుంట మండలం అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు పద్మజ అనురాధ గుముడాల చక్రవర్తి గౌడ్ రవిశంకర్ శ్రీనివాసులు సుశీల సాదియా ఫర్హత్ లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు పాఠశాల జిహెచ్ఎం రేవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అప్పంపల్లి మాజీ సర్పంచ్ కలాల్ రాజలమ్మ మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ యాదవ్ పూర్వ విద్యార్థులు శ్రీగురు భూపాల్ రెడ్డి మణివర్ధన్ రెడ్డి రంగారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ గౌడ్ యుగంధర్ రెడ్డి రాజు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పదేళ్లపాటు పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అప్పంపల్లి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్ది రాష్ట్రస్థాయిలో గుర్తింపును తీసుకొచ్చారని ప్రశంసించారు అంకితభావంతో పని చేస్తూ విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించడంతో బాటు పాఠశాలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పాఠశాల పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారని కొనియాడారు ఉపాధ్యాయులు మరి కొంతకాలం ఇక్కడే పనిచేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషివల్లే తమ ఊరి బడికి ప్రత్యేక గుర్తింపు లభించిందని అన్నారు. ఒకేసారి ఉపాధ్యాయులంతా వెళ్లిపోవడం తమకెంతో బాధ కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతనంగా పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులను సన్మానించారు.

## తోట్లే, నామకరణం మహోత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కే.ఎస్.ఫంక్షన్ హాలో జరిగిన పెదొడ్డి రామకృష్ణ కుమార్తె కుమారుడి తొట్లే,నామకరణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, తుమ్మల నర్సింహులు, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, మహేష్, నాగరాజు, టి ఎన్ ఆర్ జగదీష్, బిల్డర్ రామకృష్ణ,డి.ఆర్.శ్రీధర్,కుర్వ శ్రీనివాసులు, రంజిత్, ఆనంద్ గౌడ్,కొటేష్,బోయ శ్రీనివాసులు, సద్దనోంపల్లి గోపాల్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,దడవాయి నర్సింహులు,కృష్ణయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం పట్ల హర్షం : అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్



**చారకొండ మేజర్ న్యూస్ :** కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారయణరెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణల సహకారంతో కల్వకుర్తి ఆర్టీసీ డిపో నుంచి మండలంలోని ఎర్రపల్లి, జేపల్లి, గోకారం, చంద్రాయన్పల్లి, రాంపురం, చారకొండ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సును అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్ ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాలకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సు రావడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బస్సు సౌకర్యం కలల్పించడంతో అచ్చం పేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కశిరెడ్డి నారయణరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాంగౌడ్, మండల వర్కింగ్ ప్రసిడెండ్ పానుగంటి అంజయ్య, మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, గుండె శివగౌడ్, రాచమళ్ల చంద్రశేఖర్, ఏసారపు ఆశోక్ గౌడ్, బాడిగ జనార్దన్ గౌడ్, సందూరి కృష్ణయ్య గౌడ్, చారకొండ విజయ్, ఆర్టీసీ డ్రైవర్లు రవి, మల్లయ్య, కండాక్టర్ రాములయ్య పాల్గొన్నారు.

## పదోన్నతి పై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**కోయిల్‌కొండ న్యూస్ :** మండల పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు కిషన్ పదోన్నతిపై వెళుండడంతో ఆయనకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఆత్మీయులు పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు కిషన్ అందించిన సేవలు మరువలేనివి అని వారు పేర్కొన్నారు. క్రమము తప్పకుండా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరిగిందన్నారు. నూతనంగా ఇబ్రహీం నగర్ గ్రామ ప్రాథమి కొన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా నర్సింలు బాధ్యతలను చేపట్టారు. గ్రామస్తులు పదోన్నతి పై వెళున్న ఉపాధ్యాయులకు సన్మానం చేస్తూ నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. పాఠశాలకు గ్యాస్ సిలిండర్ అందజేత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ టీ లక్ష్మీ నర్సింలు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీ బాలకృష్ణయ్య పాఠశాలకు గ్యాస్ సిలిండర్ ,స్టవ్వును అందజేశారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల బృందం ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించండి - సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పి .వెంకటేష్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామంలో గల ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు నియమించాలని సిపిఐ నారాయణపేట జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటేష్ పేట జిల్లా కలెక్టర్ ను, డిఇఓ లను కోరారు. శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంత్రోని పల్లి గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు 60 మంది పైగా ఉన్నారన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు ప్రమోషన్ పై బదిలీ కావడం జరిగిందన్నారు. నేటికీ గత 20 రోజులు గడుస్తున్న పాఠశాలకు ఉపాధ్యాయులు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్తులు విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంత్రోని పల్లి గ్రామస్తుల, పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో పేట జిల్లా కలెక్టర్ కార్యాలయం, డిఈ ఓ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## మక్తల్‌లోకోర్టు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు సన్మానం



నారాయణ పేట మేజర్ న్యూస్ : మక్తల్ మున్సిఫ్ కోర్టు ఏర్పాటు లో తీవ్రమైన కృషిచేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శుక్రవారం నారాయణపేట న్యాయవాదులు మక్తల్ లోని అయన స్వగృహంలో ఎమ్మెల్యేని ఘనంగా శాలువ పూలమలతో సన్మానించారు అనంతరం న్యాయ వాదులు ఎమ్మెల్యేకు మక్తల్ నుండి నారాయణ పేట వరకు రోడ్డు పునర్నిర్మాణం చేయాలని కోరారు. భారత శిక్షణ అధ్యక్షులు దామోదర్ గౌడ్ మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ కార్యదర్శి చెన్నారెడ్డి జాయింట్ కార్యదర్శి జాయింట్ సెక్రెటరీ కోశాధికారి ఆడిన శ్రీనివాస్ సీనియర్ న్యాయవాదులు ఎస్ నారాయణ కురుమన్న గౌడ్ లక్ష్మీపతి గౌడ్ న్యాయవాదులు దత్తాత్రేయ, సూర్య ప్రకాష్ ఎం భరత్ కుమార్ పాల్గొన్నారు.

## బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి



మక్తల్ మేజర్ న్యూస్: బదిలీలకో సం ఎన్నో సంవత్స రాలుగా ఎదురు చూసినా యస్‌జిటి ఉపాధ్యాయులకు బదిలీ జరిగిన కూడా అధికారులు రిలీవ్ చేయక పోవడం, విద్యాశాఖ అధికారుల అనాలోచిత నిర్ణయంతో ఉపాధ్యాయులు నిరుత్సాహానికి లోను కావడం జరిగింది అని ఉపాధ్యాయులు అన్నారు.బదిలీ పొందిన యస్‌జిటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని మక్తల్ మండల పరిధిలోని కర్ని గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు,శుక్ర వారాల్లో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్,మండల నోడల్ ఆఫీసర్ అనిల్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ చంద్రకళకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకునేది లేదు



కోస్గి మేజర్ న్యూస్ : రోడ్డు విస్తరణలో భాగంగా కోస్గి పట్టణంలోని ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తారనే సమాచారంతో దళిత సంఘాల నాయకులు కోస్గిమున్సిపల్ కమిషనర్ శశిధర్ కు మరియు తహసిల్దార్ కు శుక్రవారం నాడు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు బ్యగరి రాములు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి స్థలం నుండి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకోబోమని రోడ్డు నిర్మాణం తర్వాత తిరిగి అదే స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుండి గాని ప్రభుత్వ ఉన్నత అధికారుల నుండి గాని స్పష్టమైన లిఖిత పూరిత హామీ వస్తే గాని విగ్రహం తొలగించడానికి ఒప్పుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ పి ఎస్ నాయకులు పోకల లక్ష్మణ్, వెంకటయ్య,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



వెల్దండ : మండల పరిధిలోని రాచూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో గత 8 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా బోధన చేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయ బృందాన్ని శుక్రవారం యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పడకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి వీడ్కోలు పలికారు. ఉత్తమ చదువులు చెప్పే ఉపాధ్యాయులకు విద్యార్థులు ఎల్లవేళలా ఉనపడి ఉంటారని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ, శ్రీనివాస్, జ్యోష్న , శ్రీలత తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీలో అవినీతి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## - ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీల ధర్నా



కల్వకుర్తి మేజర్ న్యూస్ : ఉపాధి హామీలో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తర్నికల్ గ్రామ ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కల్వకుర్తి మండలంలోని ఎంపిడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపిడిఓ వెంకట్రాములు కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 250 మంది ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఉన్నాయని 2018 నుండి 150 మంది కూలీలకు డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు, మా కూలీల డబ్బులు మాకు ఇప్పించాలని అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, ఉపాధి హామీ కూలీలకు డబ్బులు వచ్చేలా చూస్తానని ఎంపిడీవో హామీ ఇచ్చినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అనసూయ, అలివేలు, సుభద్ర, లక్ష్మమ్మ, రాములమ్మ, ఊర్మిళ, ధనమ్మ గ్రామస్తులు తాళ్ల సురేష్ గౌడ్, శ్రీశైలం, శ్యామ్ సుందర్, వెంకట్రామ్ తదితరులు ఉన్నారు.

## తక్షణమే విద్యా వాలంటీర్లను నియమించాలి : పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి ఈ.తిమ్మన్న



మాగనూరు మేజర్ న్యూస్ : ఇటీవల ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రమోషన్లు బదిలీల కారణంగా నారాయణపేట జిల్లాలోని ఏకోపాధ్యాయ విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాల నుంచి ప్రమోషన్లలో వెళ్లిపోయిన ఉపాధ్యాయుల స్థానంలో వాలంటీర్లను నియమించి ఆ పాఠశాలు యధావిధిగా నడిచేటట్లు విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలి. పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి ఈ.తిమ్మన్న అన్నారు. ఈ తిమ్మన్న మాట్లాడుతూ మాగనూరు మండలంతో పాటు నారాయణపేట జిల్లాలోని చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు నష్టం జరుగుతున్నదని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఆవేదన చెందుతున్నారని ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఇతర పాఠశాల నుండి ఉపాధ్యాయులను పంపుటకు కూడా రేష్నలైజేషన్ నామ్స్ ప్రకారం అవకాశం లేదని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వాపోతున్నారు. అని తిమ్మయ్య అన్నారు. విద్యార్థులకు నష్టం జరగకుండా తక్షణమే విద్యా వాలంటీలను నియమించాలి అని, డి.యస్.సి ఉపాధ్యాయులు వచ్చేవరకు ఆగకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే విద్యా వాలంటీర్లను నియమించాలని పిఆర్‌టియు మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి ఈ.తిమ్మన్న ప్రభుత్వాన్ని కోరారు.

## బోరు మోటారుకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



ఊర్కొండ, మేజర్ న్యూస్: ప్రజల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి అన్నారు. మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో ఎస్సి కాలనిలో ఎమ్మెల్యే నిధుల ద్వారా బోరు తవ్వడంతో పాటు బోరు మోటారుకు నిధులు మంజూరు చేశారు. దాంతో శుక్రవారం బోరు తవ్వడంతో పుష్కలంగా నీరు రావడంతో మోటారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో తాగునీరు లేక సతమవుతున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే తాగునీటి కొరతను తీర్చడం జరిగిందని అన్నారు. దాంతో ఎస్సీ కాలానికి సంబంధించిన ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే అభివృద్ధి అని ప్రజలకు మేలు చేయడానికి కృషి చేస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధి తో పాటు మండలాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ, అదేవిధంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషి చేస్తున్నారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, నాయకులు వహీద్, అంజయ్య గౌడ్, అశోక్, రాజేష్, శ్రీనివాసులు, షైబాజ్, కైసర్, అంజిబాబు, భాస్కర్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం : మున్సిపల్ కమిషనర్ శశిధర్



కోస్గి మేజర్‌న్యూస్: ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్ పట్టణంలోని 10వ వార్డులో పర్యటించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం పట్టణంలో పర్యటించి వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. హరిజన వార్డు లో పర్యటిస్తూ గృహాల వద్ద ఉన్న నీటి తొట్టిలో నిల్వ నీటిని తొలగించారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని,మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. మురికి కాలువలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు ఆయిల్ బాల్స్ మరియు మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేయాలని సిబ్బందికి సూచించారు.ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు,టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. హరిత శుక్రవారం లో భాగంగా కోస్గి పట్టణంలోని హరిజన్ వాడ మొక్కలను నాటారు. ప్రజలంతా కూడా తమ ఇళ్ళ వద్ద మొక్కలను సంరక్షించుకోవాలని ప్రతి రోజూ ఇంటి ఆవరణలో గల మొక్కలకు నీరు పట్టాలని తెలిపారు. పచ్చని మొక్కలతో కాలుష్యం తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత



గద్వాల మేజర్ న్యూస్: మల్దకల్ మండలం అమరావాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదోన్నతులు పొందిన,బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సరిత ముఖ్య అతిధులుగా హాజరైన్నారు. బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ మరియు స్వాగత సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితపాఠశాలప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం సరిత మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమేనని,పని చేసిన చోట మంచి పేరు సంపాదించుకోవాలన్నారు.విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేసిన ఉపాధ్యాయులు పాఠశాలను వీడి బదిలీపై వెలుతున్న సందర్భంగా వారికిదే ఆత్మీయ వీడ్కోలు పలకడం జరుగుతుందని సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి అలివేలమ్మ అమరావాయి కృష్ణారెడ్డి,జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నరేష్,మాజీ సర్పంచ్ పద్మమ్మ, ధోని ఆంజనేయులు, కుర్వ శ్రీనివాసులు, తిమ్మయ్య, లక్ష్మణ్, గోపాల్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి



వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 22వ వార్డుకు చెందిన గొల్ల పెద్ద బాలయ్య అనారోగ్యంతో హైదారాబాద్ బసవ తారకం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల పర్యవేక్షకులు, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బాధితుడు బాలయ్య ను శుక్రవారం పరామర్శించి వైద్యులకు సూచనలు చేశారు. బాలయ్య కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. బాలయ్య ధైర్యంగా ఉండాలని, అన్నివిధాలుగా తాను అండగా వుంటానని భరోసా ఇచ్చారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్, మాధవ్ రెడ్డి, నరేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## రైతలకు సబ్సిడీ డ్రిప్ పై దరఖాస్తు ఆహ్వానం

### - వి.వి.ఎస్ సాయిబాబా, డిహెచ్, ఎస్.ఓ జిల్లా అధికారి



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో సాగుకు ఆసక్తి గల అన్నదాతల నుంచి దరఖాస్తుల ఆహ్వానం పలికారు. జిల్లా హార్టికల్చర్ మరియు సెరికల్చర్ అధికారి సబ్సిడీపై డ్రిప్ పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు అని అధికారి వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగానే ఆయిల్ పామ్ సాగుకు రాయితీలు కల్పించి ప్రోత్సహిస్తున్నది. ఈ ఏడాదిలో 2024-25 నారాయణపేట జిల్లాలో 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ కి సబ్సిడీ లో పరికరాలు అందించేందుకు జిల్లా ఉద్యాన శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. పండ్ల తోటలను సాగు చేస్తున్న రైతులకు బీసీలకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీ లో డ్రిప్ సిస్టమ్‌ను అందిస్తారు. కూరగాయలు, పత్తి, చెరుకు, పండ్ల తోటలకు ఏంఎన్ఆర్ఐఈజిసిలో 120 హెక్టార్ తోటలు మొక్కలు పెంచుతున్న రైతుల దరఖాస్తులకు సబ్సిడీలో డ్రిప్స్ అందగా జిల్లాలో మిగిలిన ఇంకా ఎనిమిది వందల హెక్టార్లకుగాను సబ్సిడీ లో డ్రిప్ పరికరాలు రైతులకు అందించాలని ప్రభుత్వం నుండి నివేదిక అందినట్టు జిల్లా అధికారి తెలియజేశారు. డ్రిప్స్ కావలసిన రైతులు పట్టా పాస్ బుక్కు ఆధార్ కార్డుతో మీ సేవకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు రైతుల పొలానికి వచ్చి సర్వే చేసి ఎస్టిమేషన్ ఇస్తారని దాని ద్వారా డీడీలు కట్టిన రైతులకు సబ్సిడీ డ్రిప్స్ అందించబడనని ప్రకటన తెలియజేశారు.

## అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

### - గున్ముకుల గ్రామంలో 358 సర్వేనెంబర్ పై పూర్తి విచారణ జరిపించాలి

**ధన్వాడ మేజర్ న్యూస్:** గునుముకుల గ్రామంలో ఉన్న 358సర్వేనెంబర్‌పై ధన్వాడమండల రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని నారాయణపేట జిల్లా సిపిఐ కమిటీ సభ్యులు పి. వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండు నర్సింలు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గున్ముకుల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొందరు నాయకులు 358 సర్వేలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాకు గురిచేసి ఆక్రమణ నిర్మాణాలు చేపడుతున్నారని వారు వివరించారు. ఇట్టి విషయంపై ప్రజావాణిలో నారాయణపేట జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు వివరించారు. వెంటనే ధన్వాడ మండలం తాసిల్దార్ ఆధ్వర్యంలో 358 సర్వే నంబర్ లో ఉన్న భూములను విచారణ చేపట్టాలని వారు కోరారు లేనియెడల ధన్వాడ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్ని వారు హెచ్చరించారు.

## సూర్య న్యూస్‌కు స్పందించిన అధికారులు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** గత కొన్ని రోజుల క్రితం నారాయణపేట జిల్లా కేంద్రంలో మెయిన్ రోడ్ లో మంచినీటి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సందర్భంగా సిబ్బంది గుంతాను తవ్వి అలాగే వదిలేయడంతో మంచినీళ్లు కలుషితం ఏర్పడుతుందంటూ వచ్చిన సూర్య కథనంపై అధికారులు ఎట్టకేలకు స్పందించి మరమ్మతులు చేపట్టి గుంతను మూసివేశారు.

# ప్రభుత్వాలు మారిన ఉపకార వేత(నా)లు తీరావా..?

### - రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి
### - ఫీజులు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చలో కలెక్టరేట్ వందల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించమని అన్నారు. జిల్లా అధికారికి వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి %ాఖీ×% రాష్ట్ర అధ్యక్షుడు %=ా% మూర్తి పాల్గొని మాట్లాడుతూ, గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి. కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019- 2020 - 800 కోట్లు, 2020-2021 - 2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు నందు,శ్రీనాథ్,రాధిక,ఈశ్వర్, నాయకులు కార్తీక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవల కోసమే నూతన బస్సుల ప్రారంభం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే నూతన బస్సులను ప్రారంభించ డం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి డిపో నుండి ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి మీదుగా మద్దిమడుగు కు, అదేవిధంగా చారగొండ నుండి గోకారం, చంద్రంపల్లి, రాంపురం మీదుగా కల్వకుర్తికి నూతన బస్సు సర్వీస్ లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఎమ్మెల్యేకు మొక్క ను అందజేసి శాలువాతో సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు, ప్రజల సౌకర్యార్థం మారుమూల గ్రామాలకు కూడా బస్సులను నడిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు, మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ వి, శ్రీదేవి, డిప్యూటీ ఆర్ ఎం ఓ లక్ష్మీ ధర్మ, ఇన్చార్జి డిఎం, సుజాత, అసిస్టెంట్ మేనేజర్ శ్వేత, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ నాగులు, సూపర్వైజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక నాయకులు బృంగి ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్లు గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, లక్ష్మీ రాంరెడ్డి, రవీందర్, హుమ్లి హనుమ నాయక్, బాలు నాయక్, నేటి పద్మ చిన్న, సంజీవ్ యాదవ్, భూపతి రెడ్డి, షాన్వాస్ ఖాన్, రామ్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, సంతు యాదవ్, రామరాజు, చిత్తారి శీను, ప్రవీణ్, షాకీర్, నాని యాదవ్, జమ్మల శ్రీకాంత్, బొమ్మ ఆంజనేయులు, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పి.డి.యస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా బొలెరో వాహనం టి.యస్ 06 యు.సి 0515 రాగ దానిని ఆపి తనికి చేయగా అందులో ముప్పై మూతులు కట్టిన ప్లాస్టిక్ సంచిలో పి.డి.యస్ బియ్యం ఉండగా పోలీస్ లు బొలెరో వాహన డ్రైవర్ ను విచారించగా అ పి.డి.యస్ బియ్యం నిందితుడు ఎరుకలి రమేష్ %ం/శీ% హన్మంతు %తీ/శీ% మక్తల్ వ్యక్తి గత కొంత కాలంగా ఉట్కూర్, మక్తల్ మరికల్ చుట్టు పక్కల ప్రాంతాలలో రేషన్ వినియోగదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరకు కర్ణాటక రాష్ట్రంలో అధిక ధరలకు అమ్ముకొని లబ్ధి పొందుతున్నాడు. వాహనాన్ని బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# నిధుల మంజూరు పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తా

### - పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి - పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణపు పనులను కొల్లాపూర్ చౌరస్తాలో పుట్టపాక మహేందర్ నాథ్ విగ్రహ పనులను పరిశీలించారు అనంతరం టిటిడి కళ్యాణ మండప సమీపంలో అండర్ డ్రైనేజీ పైప్ లైన్ల పనులను పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి అనుమతులు లేకుండానే కొన్ని రహదారులు వేయడం జరిగిందని అదేవిధంగా వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు బిల్లులు రాకపోవడం వల్లే ఆగిపోయాయని తన దృష్టికి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పనులను వేగవంతం చేయాలని సూచించారు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో చర్చించి ఎన్ని నిధులైన తీసుకువస్తానని కాంట్రాక్టర్లు సకాలంలో పనులను పూర్తి చేయాలని కోరారు. ఈనెల 17న కొల్లాపూర్ చౌరస్తాలో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని అదేవిధంగా టీటీడీ వద్ద అండర్ డ్రైనేజీ పనులకు కూడా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కూరగాయల రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు నిజాముద్దీన్ సునీంద్ర జక్క రాజ్ కుమార్ రెడ్డి బచ్చన్న యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757